# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 06-10-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ ఈరోజు పర్యటిస్తున్నారు.
2. రాష్ట్ర స్థాయి "స్వచ్ఛాంధ్ర అవార్డుల"ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు ప్రదానం చేస్తారు.
3. క్రీడల ద్వారా శారీరక, మానసిక వికాసం సాధించవచ్చని ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.
4. తెలంగాణలో పత్తి మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సీసీఐ, మిల్లర్లతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు సమావేశాన్ని నిర్వహిస్తారు.
5. మహిళల వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా భారత్-పాకిస్థాన్ మహిళల జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది.

==========================

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్ ఈ రోజు పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా విశాఖ సముద్ర తీరానికి చేరుకోనున్న వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్ -వి.ఎల్.జి.సి. "శివాలిక్"కు స్వాగతం పలకనున్నారు. దీనిపై విశాఖపట్నం నుంచి మా ఆకాశవాణి ప్రతినిధి డి.వి సత్యనారాయణ మరిన్ని వివరాలను అందజేస్తారు.

వాయిస్ ..28 సెకన్లు

--------------------------

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ పురస్కారాల తరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో చేపట్టిన స్వచ్ఛాంధ్ర అవార్డులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు ప్రదానం చేస్తారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' లక్ష్య సాధనలో భాగంగా ఉత్తమ పనితీరు కనబరిచిన సంస్థలు, వ్యక్తులను ఈ అవార్డులతో సత్కరిస్తారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో 69 మందికి, జిల్లా స్థాయిలో 12 వందల 57 మంది విజేతలకు బహుమతులు అందజేస్తారు.

కాగా ఈ పురస్కారాల్లో 'అనంతపురం జిల్లా స్వచ్ఛ జిల్లాగా ఎంపికవ్వగా, 3 లక్షలలోపు జనాభా ఉన్న

పట్టణాల విభాగంలో గుంటూరు జిల్లాలోని మంగళగిరి–తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, బొబ్బిలి మున్సిపాలిటీలు ముందంజలో నిలిచాయి.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి ములకల చెరువులో నకిలీ మద్యం అంశంపై గుంటూరు జిల్లా ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి గత రాత్రి సమీక్ష నిర్వహించారు. ములకలచెరువు కేసుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నకిలీ మద్యం కేసును అన్ని కోణాల్లో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యానికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదని, నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో అమృత్ పథకం ద్వారా 10వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. తిరుపతి జిల్లా గూడూరు పురపాలక సంఘ కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఈ సందర్భంగా తెలియజేస్తూ,

వాయిస్..30 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా మందసలో కార్గో విమానాశ్రయ నిర్మాణానికి రైతులు సహకరించాలని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు రైతులను కోరారు. కార్గో విమానాశ్రయ నిర్మాణంపై శ్రీకాకుళం జిల్లా పలాస రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో మందస, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన రైతుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ 'కార్గో విమానాశ్రయం నిర్మాణానికి మందస మండలం అనువైనదని విమానయానశాఖ అధికారులు సూచించారని, ఆ ప్రాజెక్టు వస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రైతులకు నష్టపరిహారంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ఆలోచన చేస్తున్నామని తెలిపారు.

---------------------------

తెలంగాణలో 2025–26 పంటకాలానికి పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కేంద్రాల ఏర్పాటుపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు సమావేశాన్ని నిర్వహిస్తారు. హైదరాబాద్‌లో నిర్వహించే ఈ సమావేశంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా–సీసీఐ కాటన్, జిన్నింగ్ మిల్లర్లకు మధ్య అంగీకారాన్ని కుదర్చనున్నారు. పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కేంద్రాల ఏర్పాటు, పత్తి శుద్ధి, బేళ్లుగా రవాణా చేసేందుకు మిల్లర్లతో సీసీఐ ఒప్పందం చేసుకోనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 1 నుంచే కొనుగోళ్లు ప్రారంభించాలని భావించినా.. సీసీఐ టెండర్లు పూర్తికాకపోవడంతో సీసీఐ, మిల్లర్లతో మంత్రి సమావేశం కానున్నారు.

---------------------------

క్రీడల ద్వారా శారీరక, మానసిక వికాసం సాధించవచ్చని ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ క్రీడా సంఘం ఆధ్వర్యంలో అనంతపురంలోని స్థానిక క్రీడా మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను మంత్రి నిన్న ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొంటూ,

వాయిస్ 20 సెకన్లు

-----------------------------

మహిళల వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా శ్రీలంకలోని కొలంబో వేదికగా భారత్ – పాకిస్థాన్ మహిళల జట్ల మధ్య జరిగిన వన్డే క్రికెట్ మ్యాచ్‌లో 88 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. తొలుత భారత్ 50 ఓవర్లలో 247 పరుగుల వద్ద ఆలౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన పాకిస్థాన్ 43 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అవడంతో 88 పరుగుల తేడాతో భారత జట్టు గెలుపొందింది. రెండు మ్యాచ్‌ల్లో గెలుపొందిన భారత జట్టు నాలుగు పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. కాగా ఈనెల 9న విశాఖపట్నంలో జరిగే తదుపరి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో భారత్ మ్యాచ్ ఆడనుంది.

-----------------------------

ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం నుంచి రాయలసీమ, తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో... ఆంధ్రప్రదేశ్‌లో రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం అధికారి ఎల్. నారాయణ పేర్కొంటూ..

..వాయిస్.. 23 సెకన్లు

మరోవైపు తెలంగాణలోనూ రానున్న మూడు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

======================